క్లుప్తంగా

గవాయ్‌పై దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ర్యాలీ



మాచర్ల రూరల్: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నేతృత్వంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడ్డ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని దళిత పీడిత వర్గాల ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించాలని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల దానియేలు, మండల ఇన్‌చార్జి మాచర్ల రూబెన్, పట్టణ అధ్యక్షుడు మరియబాబు, ఊరే మార్కు, హరీష్, రమేష్, శివ, పవన్, సందీప్ తదితరులున్నారు.

సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

ఆయుర్వేద వైద్యులు డాక్టర్ మేఘమాల



పిడుగురాళ్ల: సీపీఆర్‌పీపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ మేఘమాల అన్నారు. పట్టణంలోని 7వ సచివాలయంలో సీపీఆర్ (కార్డియో పల్మనైజ్ రీస్టార్ట్) వారోత్సవాలలో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సీపీఆర్‌పీ వలన ఎంతో ప్రయోజనమని, సీపీఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. గుండెపోటు సమయంలో సీపీఆర్ ద్వారా ప్రాణాపాయి స్థితి నుంచి కాపాడవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, సిబ్బంది, ఆశావర్కర్లు, ఆయుర్వేద సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దు

ఎస్సై మోహన్



పిడుగురాళ్ల: వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని లేని పక్షంలో అపరాధ రుసుము తప్పదని పట్టణ ఎస్సై మోహన్ తెలిపారు. పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లో శుక్రవారం రాత్రి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మోహన్ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రిబుల్ రైడింగ్ ప్రమాదకరమని అలా చేసిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకం అని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రిప్ పథకాన్ని పరిశీలించిన మైక్రో ఇరిగేషన్ అధికారి

రొంపిచర్ల: మండలంలోని బుచ్చిబాపన్న పాలెం గ్రామంలో మైక్రో ఇరిగేషన్‌లో భాగంగా సాగవుతున్న పొలాన్ని జిల్లా అధికారి ఆంజనేయులు శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వం 90 శాతం రాయితీపై డ్రిప్ అందజేసిందన్నారు. డ్రిప్ పనితీరు సంతృప్తికరంగా ఉందని తెలిపారు. మిగతా రైతులకు కూడా ఈ పథకం ఆదర్శంగా ఉండేటట్లు చూడాలని రైతుకు సూచించారు. అలాగే నాదెండ్ల మండలం ఎండుగుంపాలెంలో బొప్పాయి పంట సాగుకు డ్రిప్‌ను అందజేశామన్నారు. బిందు సేద్యం వల్ల మొక్కలకు అవసరమైన మేర నీరు అంది దిగుబడి ఎక్కువగా వస్తుందని రైతు తెలిపినట్లు చెప్పారు. రాయితీపై ఇచ్చే డ్రిప్ పథకాన్ని వినియోగించుకొని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి రైతులు లాభాలు ఆర్జించాలని సూచించారు.

ఎన్‌సీసీ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుంది

నరసరావుపేట ఈస్ట్: దేశం గర్వించదగిన పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఎన్‌సీసీ దోహదపడుతుందని ఎస్‌కేఆర్‌బీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్‌వీ నాగిరెడ్డి తెలిపారు. కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం బీ, సీ సర్టిఫికెట్లు పొందేందుకు అర్హులైన ఎన్‌సీసీ క్యాడెట్స్ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాగిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులను క్రమశిక్షణలో నడిపి వారి ఉజ్వల భవిష్యత్‌కు ఎన్‌సీసీ మార్గం చూపుతుందన్నారు. ఎన్‌సీసీ సర్టిఫికెట్లు కలిగిన వారికి విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ వర్తిస్తుందని వివరించారు. కళాశాల పాలకవర్గ ప్రతినిధి కె.వి.పురుషోత్తమరావు, 23 ఆంధ్రా బెటాలియన్ సుబేదార్ మహ్మద్ సబూర్, హవల్దార్ మేజర్ పూసర్ల రమేష్, ఎన్‌సీసీ ఆఫీసర్ మేజర్ వై.ఆంజిరెడ్డి, ప్రిన్సిపాల్ ఎ.వెంకటశివ ఏవో వై.రామ్మోహనరెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేటీకరణతో పేదలకు అన్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం

వైఎస్సార్‌సీపీ నాయకులు



కోటి సంతకాల సేకరణ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పిడుగురాళ్ల: మెడికల్ కాలేజీలు, వైద్యశాలల ప్రైవేటీకరణ పేరుతో పేదలకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ మాదాల కిరణ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని 9వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదాల కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలు బాగుండాలని మహానేత వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, 108 వంటివి తీసుకొస్తే ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చారని, కానీ కూటమి ప్రభుత్వం అక్కసుతో పేదలకు వైద్యం, వైద్య విద్య దూరం చేయాలని, ప్రైవేటీకరణకు పూనుకుందన్నారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మెడికల్ కాలేజీని పిడుగురాళ్ల పట్టణ ప్రాంతానికి దగ్గరలో తీసుకొచ్చారని, దీంతో పల్నాడు ప్రాంత ప్రజలకు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండదని అన్నారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు కందులూరి శివయ్య, మాజీ ఎంపీపీ అల్లు సత్యవతి, మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ దరియావలి, పట్టణ బీసీ సెల్ కన్వీనర్ చింతల జానకిరామయ్య, పట్టణ దివ్యాంగుల కన్వీనర్ పున్నాల వీరారెడ్డి, కౌన్సిలర్ కత్తెరపు వాసుదేవరెడ్డి, సెక్రటరీ కానాల శ్రీనివాసరెడ్డి, పట్టణ సెక్రటరీ గాదె అనంతరామిరెడ్డి, గోపవరపు రామారావు, ఆవుల అంజిరెడ్డి, గాదె నర్సిరెడ్డి, మాదాల రమేష్ బాబు, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, మేక వెంకటేశ్వరరెడ్డి, సడపొంగు అరుణ, కానాల సీత రాజ్యలక్ష్మి, మాదాల ప్రియాంక రెడ్డి, కృష్ణకుమారి, రాధ, లక్ష్మి, శైలజ, ప్రసన్నకుమారి, కృష్ణవేణి, పుల్లారావు, షేక్ జాని తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణకు అపూర్వ స్పందన

రెంటచింతల: రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నట్లు ఎంపీటీసీ, వైఎస్సార్‌సీపీ నాయకులు గాలి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన రెంటచింతలలోని ఆంజనేయస్వామి మాణ్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రచ్చబండ కార్యక్రమం చేపట్టి మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులో ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను రాష్ట్ర ప్రజలందరూ వ్యతిరేకించి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలువాయిగేటు ఉప సర్పంచి చింత సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్ల ముత్తయ్య, దొండేటి వెంకటేశ్వరరెడ్డి, దేవిరెడ్డి నారపరెడ్డి, పులి ఓబుల్‌రెడ్డి, ఆదూరి సాగర్ మర్రెడ్డి, తిరుపతిరావు, పులి కోటిరెడ్డి, గుండా కిశోర్‌కుమార్, గుదె గురవారెడ్డి, పూజల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



రెంటచింతలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు



సంతకాలు చేస్తున్న మహిళలు

మాచర్లలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

మాచర్ల: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యాన్ని ప్రైవేటీకరణ చేస్తూ పేద విద్యార్థులను రోడ్డున పడేస్తోందని వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమాదేవి పేర్కొన్నారు. కోటి సంతకాల సేకరణలో భాగంగా మాచర్ల పట్టణంలోని 30, 31 వార్డుల్లో శుక్రవారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేసి సంతకాల సేకరణ చేశారు. ప్రజలతో మాట్లాడుతూ పలు హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసులు నమోదు చేయడం తప్ప చేసిందేమీ లేదన్నారు. పేద విద్యార్థులు చదువుకోవడం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదన్నారు. 200 గడపలు తిరిగి సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వేల్పుల విజయమేరి, మాచర్ల పట్టణ అధ్యక్షుడు కోలా శ్రీనివాసరావు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు షేక్ అబ్దుల్ జలీల్, మాచర్ల సుందరరావు, షేక్ మస్తాన్, ఎస్.భాస్కర్‌రెడ్డి, ఎస్.చెన్నారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గొట్టం బ్రహ్మారెడ్డి, సంపూర్ణమ్మ, కె.మధు, పఠాన్ సత్తార్ ఖాన్, షేక్ ముస్తఫా, ఎం.పవన్‌కుమార్, ఎం.సంతోష్, చల్లా కాశయ్య, కె.గిరివర్ధన్‌రెడ్డి, యు.ఏడుకొండలు, దేవళ్ల సాంబశివరావు, రామాంజనేయరెడ్డి, ఎం.రామకృష్ణారెడ్డి, మెట్టు వీరారెడ్డి, వేల్పుల గురవయ్య, అల్లి మోజెస్, జీవన్, షేక్ మస్తాన్, షేక్ నాగూర్‌షరీఫ్, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కోటి సంతకాల సేకరణ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న రమాదేవి, నాయకులు



సంతకాలు సేకరిస్తున్న రమాదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు

బ్రహ్మనందపురం తండాలో కోటి సంతకాల సేకరణ

విజయపురిసౌత్: మాచర్ల మండలం బ్రహ్మనందపురం తండాలో వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ కన్వీనర్ కరంటోత్ చిన్నానాయక్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మెడికల్ కాలేజీల నిర్మాణాలు నిలిపివేసి వాటిని ప్రైవేట్‌కు ఇవ్వటం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కె.పర్వతాలునాయక్, కె.జబ్బార్‌నాయక్, ఎం.బిల్లానాయక్, గ్రామవె వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



బ్రహ్మనందపురం తండాలో కోటి సంతకాల సేకరణలో వైఎస్సార్‌సీపీ నాయకులు

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలి

దాచేపల్లి: ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేయటం తక్షణమే ఆపాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కోట కృష్ణ అన్నారు. మండలంలోని గామాలపాడు, శంకరపురం, భట్రుపాలెం, కాట్రపాడు గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలను శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తుందని, మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేయటం వలన ప్రజలకు వైద్య సేవలు అందే పరిస్థితి లేదన్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, కూటమి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో కదిలించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందుల జాను, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి షేక్ జాకీర్ హుస్సేన్, సర్పంచ్‌లు కొండానాయక్, శ్రీనివాసరాజు, ఎంపీటీసీ రెడ్యానాయక్, మాజీ సర్పంచ్ సంకురాత్రి వీరయ్య, ఎంపీటీసీ షేక్ ఆదాంసాహెబ్, నాయకులు యలగాల నరసింహారావు, వట్టి రత్తయ్య, చాప శేషయ్య, జంగా నారాయణ, పోలే సుధీర్, షేక్ జానీభాషా, షేక్ హుస్సేన్, వకిళ్ల వెంకటేష్, పోలే కోటేశ్వరరావు, మేదర దానియేలు, బూసిరాజు చంద్రయ్య, సంకురాత్రి కొండలు, మంచి శ్రీను, మేదర కోటేశ్వరరావు, షేక్ సిలార్‌బాషా, నెకరికల్లు సైదా, శివ, శ్రీనునాయక్, నరసింహనాయక్, కల్యాణ్ నాయక్, జగదీష్, అచ్చానాయక్, దుదేనాయక్, నరసరాజు, సింగ్, షర్మిల, జక్కా అశోక్, చెన్నారెడ్డి, వెంకటరెడ్డి, బాబు, శ్రీనివాసరావు, జానేష్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లునాయక్, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.



గామాలపాడు కోటి సంతకాల సేకరణలో వైఎస్సార్‌సీపీ నేతలు

ఇంటింటా సంతకాల సేకరణ

మాచర్ల రూరల్: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని రాయవరం గ్రామంలో ఇంటింటా సంతకాలను సేకరించారు. గ్రామ మాజీ సర్పంచ్ పినపాటి సుందరలీల నేతృత్వంలో ఎస్సీ కాలనీలో ప్రతి ఇంట సంతకాలు సేకరించారు. 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టి పేదవానికి కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న మాజీ సీఎం జగన్ లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం నీరుగార్చేలా ప్రైవేటీకరణ చేపట్టడం దారుణమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పినపాటి ప్రవీణ్, యాకోబు, నందిగం రమేష్, యెలీషా, బాబు, పినపాటి మాణిక్యరావు, సంసోన్, పేరుపోగు శేషగిరిరావు, కిషోర్, నాగూర్ తదితరులున్నారు.



రాయివరంలో కోటి సంతకాలు సేకరణలో వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రతి ఒక్కరూ ఫ్రైడేని డ్రై డేగా పాటించాలి

డీఎంహెచ్‌వో రవికుమార్

వెల్దుర్తి: ప్రతి ఒక్కరూ ఫ్రైడేని డ్రై డేగా పాటించి, రోగాల బారి నుంచి రక్షణ పొందాలని డీఎంహెచ్‌వో రవికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని దావుపల్లి తండా, వెల్దుర్తిలోని కస్తూర్బాగాంధీ స్కూల్, గుండ్లపాడు గ్రామంలో జరుగుతున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. దావుపల్లి తండాలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని కస్తూర్బాగాంధీ స్కూల్‌ను సందర్శించి పారిశుద్ధ్యం, వంట గదుల నిర్వహణ, తాగునీటి గురించి ఆరా తీశారు. విద్యార్థులకు చేస్తున్న పరీక్షలను పరిశీలించారు. గుండ్లపాడు గ్రామంలో జరుగుతున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. ఫ్రైడేను డ్రై డేగా పాటిస్తే మలేరియా, డెంగీ, చికెన్ గున్యా లాంటి వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. ప్రజలకు ఆరోగ్య విద్యపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్, ఆరోగ్య విస్తరణాధికారి సుధాకర్, సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దావుపల్లి తండాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో రవికుమార్

పత్తిలో అధిక దిగుబడులు సాధించాలి

ఆచార్య ఎన్‌జీ రంగ వర్సిటీ సంచాలకులు శివనారాయణ

దాచేపల్లి: పత్తి పంటలో అధిక దిగుబడులు సాధించాలని ఆచార్య ఎన్‌జీ రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.శివనారాయణ అన్నారు. దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలో నిర్వహిస్తున్న పత్తిలో అంతర సాగు పద్ధతిని శుక్రవారం ఆయన పరిశీలించారు. దాచేపల్లిలో 50 ఎకరాల పత్తి పంట సాగును పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. అంతర సాగు పద్ధతిని పాటించడం వలన ఎకరానికి సుమారు 14 వేల మొక్కలు పడతాయని, మొక్క 45–50 రోజుల వయసులో, వాతావరణ అనుకూలతని బట్టి మెపిక్వాట్ క్లోరైడ్‌ని (చమత్కార) ఎకరానికి 150 మిల్లీలీటర్లు ఒకసారి, 65–70 రోజుల పంట కాలంలో ఎకరానికి 200 మిల్లీలీటర్లు ఇంకోసారి స్ప్రే చేసుకోవాలని తెలిపారు. దీని వలన మొక్క ఎత్తుని తగ్గించి, కింది వరుస కాయలు బాగా లావుగా రావడమే కాకుండా కాయ ఒకేసారి పగిలి దిగుబడి 15 శాతం అధికంగా వస్తుందని వివరించారు. పత్తిని కుళ్లు నుంచి కాపాడి, 2–3 తీతలలో పంట దిగుబడి వచ్చి గులాబీ రంగు పురుగు నుంచి కాపాడవచ్చని డాక్టర్ శివనారాయణ చెప్పారు. ఈ పద్ధతిలో పత్తి తొందరగా కోతకు వస్తుందని, దీని వలన రెండవ పంట విత్తుకోవడానికి అనుకూలంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రెండో పంటగా పత్తి తరవాత వరి, శనగ పంటలను వేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్, సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ టి.వెంకటేశ్వరరెడ్డి, ఏవో వెంకటేశ్వర్లు, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది కె.భవ్య, ఎం.వెంకటేశ్వర్లు నాయక్, వివేక తదితరులు పాల్గొన్నారు.



పత్తిపంట పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు

పత్రికా స్వేచ్ఛను కాపాడండి

గురజాల: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పత్రికా స్వేచ్ఛ లేకుండా అణగదొక్కాలనే లక్ష్యంతో ఉన్నారని సాక్షి మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి ఎంఎస్ నాగేశ్వరరావు అన్నారు. రెవెన్యూ డివిజన్ కేంద్రం గురజాలలో శుక్రవారం సాక్షి ఎడిటర్ ధనంజయ్ రెడ్డి, నెల్లూరు బ్యూరో చీఫ్‌లపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడంతో పాటు వారిని బెదిరింపులకు గురిచేయడంపై నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ బుక్ రాజ్యాంగం పత్రికా స్వేచ్ఛ మీద కూడా ప్రయోగిస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ ఈ విధంగా లేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పత్రిక విలేకరులపై, యాజమాన్యాలపై దాడులు, అక్రమ కేసులు ఎక్కువైపోయాయన్నారు. విలేకరులపై అక్రమ కేసులు, వారిని భయాందోళనకు గురిచేయడం వంటి వాటిని మానుకోవాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సుజాతకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు అజయ్‌కుమార్, రామారావు, పాపారావు, వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ రహీం, రాజారత్నారెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, బాలకృష్ణారెడ్డి తదితరులున్నారు.

మూతపడ్డ రేమిడిచర్ల రైతు సేవ కేంద్రం

బొల్లాపల్లి: మండలంలో రైతు సేవ కేంద్రాల తలుపులకు తాళాలు దర్శనమిస్తున్నాయి. గత రెండు రోజులుగా రేమిడిచర్ల రైతు సేవ కేంద్రం తలుపు మూసి ఉందని, సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ సీజన్ కావడంతో ఏమైనా సలహాల కోసం వెళ్తే తాళాలు వేసిన తలుపులు దర్శనమిస్తున్నాయని అంటున్నారు. అదే విధంగా మేళ్లవాగు రైతు సేవ కేంద్రం నుంచి ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు. దీనిపై ఏఈవో అప్పారావును అడగ్గా రేమిడిచర్ల వ్యవసాయ సహాయకులు వెంకటేశ్వర్లు నాయక్ ఈ-క్రాప్ నమోదుకు వెళ్తూ డోర్స్ లాక్ చేయాల్సి వస్తుందని, మేళ్లవాగులో ఎరువులు అందుబాటులో ఉంచామని తెలిపారు.

చెత్త నుంచి సంపద తయారీపై శిక్షణ

శావల్యాపురం: చెత్త నుంచి సంపద వచ్చేలా మహిళలను చైతన్యవంతులుగా చేయడంలో వీవోఏలు కీలకపాత్ర పోషించాలని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి వెలుగు అధికారులు, వీవోఏలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంపీడీవో సీతారామయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెత్తను కేవలం వ్యర్థంగా చూడకుండా దాని నుంచి సంపద సృష్టించేలా శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలను మహిళలకు అవగాహన కల్పించడంలో వీవోఏలు కృషి చేయాలన్నారు. ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ బొద్దు యాకోబు, మండల సమాఖ్య అధ్యక్షురాలు భారతి, ఏపీఎం రామారావు, పరిపాలన అధికారి పద్మజారాణి, రిసోర్సుపర్సన్ అరుణభారతి పాల్గొన్నారు.

'స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర'పై అవగాహన



వినుకొండ: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, సామాజిక పరిశుభ్రత, బహిరంగ మలమూత్ర విసర్జన నివారణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలు, ఆహారంను వృధా చేయడంలో ఎదుర్కొనే సవాళ్లు తదితర అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా డాక్టర్ సుంకర అనూష మాట్లాడుతూ గుండె జబ్బులు, రొమ్ము క్యాన్సర్, ఇతర స్త్రీ సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ ఆంధ్రపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం శైలజ, ఉపాధ్యాయులు, మున్సిపల్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

తహసీల్దార్ బి.కరుణకుమార్

దుర్గి: సమాజంలో విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని తహసీల్దార్ బి.కరుణకుమార్ అన్నారు. శుక్రవారం ఉపాధి హామీ మీటింగ్ హాల్లో కార్డ్స్ సంస్థ బాలబాట ఏరియా కో ఆర్డినేటర్ కుక్కమూడి ప్రమీల ఆధ్వర్యంలో జరిగిన బాలబాట డెవలప్‌మెంట్ ఆర్గనైజర్(డీవో)ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా విద్య కోసం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మండల అభివృద్ధి అధికారి సుగుణ కార్డ్స్ సంస్థ విద్యకు సంబంధించి చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. హౌసింగ్ ఏఈ ఎస్తేరు రాణి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. కార్డ్స్ సంస్థ బాలబాట డిప్యూటీ డైరెక్టర్ తాళ్ళూరి అమర్నాథ్ మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా దళితుల విద్యాభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. గ్రామాలలో డీవోల ద్వారా 1 నుంచి 5 వరకు చదివే దళిత విద్యార్థులకు ఆటపాటల ద్వారా విద్యనందించటం, పల్లెల్లో పచ్చదనం, పరిశుభ్రత, పెరటి తోటల పెంపకం, స్వయం సహాయక జీవన విధానం వంటి అంశాలపై పనిచేస్తుందన్నారు. అనంతరం డీవోలకు 2 నెలల ప్రొవిజన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల డీవోలు తదితరులు పాల్గొన్నారు.



కిట్‌ను అందజేస్తున్న దృశ్యం

డ్వాక్రా మహిళలు పచ్చదనం–పరిశుభ్రతకు సహకరించాలి

ఎంపీడీవో శ్రీనివాసరావు

రెంటచింతల: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం–పరిశుభ్రత కార్యక్రమానికి గ్రామాలలో డ్వాక్రా మహిళలు సహకారం అందించాలని ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాసరావు కోరారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మూడు రోజుల శిక్షణ తరగతులలో భాగంగా శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి సీఆర్పీ రోజుకు 100 మంది చొప్పున పది రోజులలో 1,000 మందికి తడి–పొడి చెత్తపై అవగాహన కల్పించాలన్నారు. ఇంటి వద్దకు క్లాప్ మిత్రలు వచ్చినప్పుడు తడి–పొడి చెత్తలను విడివిడిగా అందివ్వాలని సూచించారు. మండలంలోని 11 గ్రామాల పరిధిలో మొత్తం 13 మంది సీఆర్పీలు ఉన్నారని వారు ఒక్కొక్కరూ 1,000 మంది చొప్పున 13 వేల మందికి అవగాహన కల్పించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాలలో ఎవరూ కూడా వీధులలో చెత్త చెదారం పడవేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ బాబునాయక్, ఏపీఎం కృపావాణి, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

దాసునాయన మఠంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు

నాదెండ్ల: గణపవరంలో కొలువైయున్న ఆంజనేయ ఉపాసకులు అచల దాసునాయన సద్గురు మఠంలో శుక్రవారం మఠాధిపతుల ప్రవచనాల కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా గుంటూరు బ్రహ్మం మఠం పీఠాధిపతి యానాదుల సత్యనారాయణ, చిరుమామిళ్ళ అమ్మవారి పీఠం పీఠాధిపతి భక్తానందస్వామి, వేజెండ్ల పేరిరెడ్డి పీఠాధిపతి జగన్నాథరెడ్డి, తడికమళ్ళ వెంకటరెడ్డి పాల్గొని వేదాంత పరిచయం, వేద పఠనం చేశారు. అనంతరం పీఠాధిపతులను స్థానిక పీఠాధిపతి కటారు దాసునాయన, కటారు శ్రీనివాసరావు, హనుమాయమ్మ సత్కరించారు.